జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 11 మార్చి 2025 | మార్చి | 2025 | పేజీలు : 7

# నిక్షిప్త చిట్ ఫండ్ డైరెక్టర్లు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**-టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గత కొంతకాలంగా నగరంలోని ప్రవేటు చిట్స్ నిర్వహిస్తు రెండు కోట్లకు పైగా మోసం చేసి చిట్టి బాధితుల నుండి తప్పించుకొని తిరుగుతున్న చిట్ ఫండ్ డైరెక్టర్లు సంగిశెట్టి కరుణాకర్, మూల ఉమామహేశ్వర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. సుమారు 42 మంది చిట్టి బాధితులకు ఇవ్వవలసిన 2 కోట్ల 17 లక్షల రూపాయలు ఇవ్వకుండా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకొని తిరుగుతున్నారని, ఇటీవల మరిపెడ బంగ్లా కు చెందిన భూక్య శ్రీనివాస్ అనే బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వీడియోస్ కాలనీలో ఉన్న వీరిద్దరిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. కేసు దర్యాప్తులో వుందని అన్నారు.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-రెవెన్యూ శాఖపై అత్యధిక దృష్టి ఉంటుంది

-భూ చట్టాలపై పూర్తిగా అవగాహన ఉండాలి

-ప్రజలకు సేవా దృక్పథంతో మన విధులు నిర్వహించాలి

-టిటిడిసిలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజయితీగా చేయాలని అన్నారు.

**వివరాలు 5 లో**

# ఇళ్ల స్థలం పట్టాలు అయితే ఇచ్చారు కానీ ఇంటి స్థలం ఎక్కడ ?

**తిరుమలాయపాలెం, మార్చి 10, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల కోసం 4 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఒక్కొక్క కుటుంబానికి 75 గజాల చొప్పున సుమారుగా 120 మందికి అధికారికంగా ప్లాట్లు పంచడం జరిగింది. కానీ ఆ ప్లాట్ల నీ ప్లాట్లుగా విభజించి సదరు వ్యక్తులకు ఇప్పటివరకు కూడా ప్లాట్లు చూపించలేదు కాగితాల పూర్వకంగా మాత్రమే ఇచ్చారు ఈలోగా ఎలక్షన్ కోడ్ రావడం వల్ల ఎలక్షన్లు జరగటం గత ప్రభుత్వం అధికారాన్ని కోల్పోవడం వచ్చిన కొత్త ప్రభుత్వం ఇప్పటివరకు వాటి ఊసేతక్కపోవడం శోచనీయం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తిరుమలాయపాలెం మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ప్రజా పాలన కార్యక్రమంలో మా భూమి మాకు చూపించండి అంటూ నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో ఎమ్మార్వోలకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అట్టి విషయంపై గ్రామస్థులు మాకు ఇచ్చిన ప్లాట్లను తక్షణమే చూపించాలని దానితో పాటు మాకు ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేయాలని ప్రజా పాలన కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేయగా దీనిపై స్పందించిన అధికారులు 15 రోజుల్లో మీకు పరిష్కారం చూపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కొమ్ము వీరబాబు, కొలిచలం శ్రీనివాసరావు , సిపిఐ మండల సహాయ కార్యదర్శి సీమా రామకృష్ణ, కొమ్ము చిరంజీవి, కొమ్ము బుజ్జి, రాములు, కొమ్ము బుచ్చమ్మ, విజయలక్ష్మి, కుర్ర సైదమ్మ, పోలె బోయిన కొండలు, పోలెబోయిన ఏడుకొండలు వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన శాల నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే ఆవకాశం వుందనన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# బాలిక ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకం





కూసుమంచి మార్చి 10 ప్రజా జ్యోతి

కూసుమంచి మండల పరిధిలోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జక్కేపల్లిలో ఐదో తరగతి చదువుతూ,చదువులో అత్యంత ప్రతిభను కలిగిన విద్యార్థులకు జక్కేపల్లి గ్రామ నివాసి అయిన తిప్పని వీరారెడ్డి 5000 రూపాయలు ఇస్తానని ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు గండి వీరబాబు, స్రవంతి దంపతుల కూతురు అయిన గండి బ్లెస్సి అనే విద్యార్థిని ఎంపిక కావటం జరిగింది. వారికి 5000 రూపాయలు నగదు అందించి, కష్టబడి చదివి ప్రయోజకులు అవ్వాలని వీరారెడ్డి గారు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం వీరారెడ్డి ని పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాంకోటి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ కొత్త ఇందిరమ్మ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బి ధర్మాబాయి, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేంద్ర, జానీ మియా, కృష్ణలత, లక్ష్మీనారాయణ, నారాయణ, జ్యోతి, పుష్ప, హుస్సేన్ గ్రామస్తులు పలువురు అభినందించడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక





కూసుమంచి మార్చి 10 ప్రజా జ్యోతి

ఎన్ని ఏళ్ళు గడిచినా పాఠశాల్లోనీ విద్యార్థి దశ మళ్ళీ తిరిగి రానిది. కానీ నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడానికి ఇటీవల కాలంలో గెట్ టుగెదర్ (ఆత్మీయ సమ్మేళనం) వంటివి ప్లాన్ చేస్తున్నారు పూర్వ విద్యార్థులు. కలిసి చదువుకున్నారు పదవ తరగతి పూర్తి చేసుకుని పాతికేళ్ళు అయింది. వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోటుకు చేరి చిన్ననాటి స్నేహాన్ని , అల్లరిని , పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కూసుమంచి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివి పాతికేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులందరూ ఓ చోట కలిశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి కూసుమంచి వేదిక అయింది . ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరించున్నారు. అందరూ కలిసి ఆట పాటలతో సందడి చేశారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. చాలా సంవత్సరాల తర్వాత అందరూ కలవడంతో చివరిగా తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి అందరూ కలిసి గ్రూపుగా ఫోటో తీసుకున్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా

**-నివాళులర్పించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం స్త్రీ సాధికారత కోసం నినాదం ఇచ్చిన తొలి మహిళ, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సామాజిక ఉద్యమ కారిణి, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, ఖమ్మం మూడవ పట్టణ ఉపాధ్యక్షులు దార్ల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

.

## కాలువ లో ప్లాస్టిక్‌మెటీరియల్ వేసినందుకు పలువురికి జరిమానా

**-మున్సిపల్ అధికారులు**





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని తిరుమల లార్జ్ దగ్గర కాలువ లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వేసినందుకు గాను 2000 రూపాయల జరిమానా విధించడం జరిగినది. తిరుమల లార్జ్ పక్కన ఉన్నటువంటి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ మెటీరియల్ కాలువలో వేసినందుకు గాను వారికి 2,000 జరిమానా విధించడం జరిగినది. 21 డివిజన్లో వీధి వ్యాపారులు కాలువ లో చెత్త వేసినందుకు గాను 1000 జరిమానా విధించడం జరిగినది. 12వ డివిజన్లో సి అండ్ డి వేస్ట్ కాలువలో వేసినందుకుగాను 2,000 జరిమానా వేదించడం జరిగినది. 36 డివిజన్లో గార్బేజ్ కాలువలో వేసినందుకుగాను 1000 రూపాయల జీవన విధించడం జరిగింది.

## వీరణరీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రీబాయి పులే వర్ధంతి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వీరణరీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పులే వర్ధంతినీ ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం నగరం లోని కిమ్స్ హాస్పటల్ సమీపంలోని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పుల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీరణరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ.. మహిళల కోసం అహర్నిశలు పాటుపడి, పురుషులతో పాటు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి పోరాడిన సావిత్రి బాయి పులే పేరుతో ప్రతి జిల్లా కేంద్రంలో అధ్యయనం కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావిత్రీబాయి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని అన్నారు. జయంతి, వర్ధంతులను కూడా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సూచించారు. సావిత్రీబాయి చిత్రపటాలు ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో ఉండేలా ప్రభుత్వం ఓ సర్కులర్ జారీ చేయాలన్నారు. మహిళా చట్టాలను పటిష్ఠంగా అమలు చేయడమే సావిత్రీబాయి కి అర్పించే నిజమైన నివాళి అని ఉపేంద్రబాయి అన్నారు. అనంతరంవీరణరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యదర్శి కె. స్పందన మాట్లాడుతూ.. మహిళలకు దక్కాల్సిన రిజర్వేషన్ కోటను అమలుచేసి, రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అనేక అవకాలు కల్పించేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్యా జ్యోతి, ప్రధానకార్యదర్శి విజయ, సహాయ కార్యదర్శి ప్రియాంక, అధికార ప్రతినిధి పి. లక్ష్మి, ఆ సంఘం నాయకురాలు ఝాన్సి, సుభద్ర, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైరల్ ఫీవర్ తో వ్యక్తి మృతి



పెనుబల్లి, మార్చి 10, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామానికి చెందిన బన్నే శ్రీనివాసరావు (35) గత రెండు రోజులుగా జ్వరం తో బాధ పడుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఆదివారం జ్వరం ఎక్కువ అవ్వడంతో ఖమ్మం లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైరల్ ఫివర్ గా గుర్తించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం తెల్లవారుజామున చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతుడుకి భార్య ఇద్దరు కుమార్తెలు ఉండగా వ్యవసాయం జీవనదారంగా బతుకుతున్న కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ఆధారం లేకుండాపోయిందని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

# ఖమ్మం లో ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలి. రామ్మూర్తి నాయక్

**-గిరిజనుల హక్కుల కోసం పోరాటాలు. జగన్**
**-తండాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి. నరసింహా**

కూసుమంచి మార్చి 10 ప్రజా జ్యోతి



కూసుమంచి మండల పరిధిలోనిలాల్ సింగ్ తండా తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య కూసుమంచి మండల 4 వ మహాసభ ఆదివారం సాయంత్రం కూసుమంచి మండల పరిధిలోని, లాల్ సింగ్ తండా గ్రామంలో భూక్యా మల్సూర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఐటీడీఏ భద్రాచలంలో ఉండటం వలన గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఖమ్మం నగరంలో ఐటీడీఏ ను ఏర్పాటు చేసి ట్రై కార్ లోన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందజేయాలని అన్నారు. అనంతరం తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహా మాట్లాడుతూ గత ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి ఎలాంటి సౌకర్యాలు, నిధులు గాని మంజూరు చేయకుండా వదిలేయడంతో తండాలలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామపంచాయతీ కార్యాలయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**

మహాసభల అనంతరం 13 మందితో కూసుమంచి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా భూక్య వీరన్న, ప్రధాన కార్యదర్శిగా మల్సూర్ లు ఎన్నికయ్యారు. మండలంలోని గిరిజనుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, సంఘం మండల నాయకులు భూక్య ప్రసాద్, భూక్య శ్రీకాంత్, భూక్య ప్రశాంత్, ధరావతు మల్సూర్, రాములు నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎల్.ఆర్.ఎస్. అవగాహన సెమినార్

**-జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు**






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటు చేసిన అవగాహన సెమినార్ విజయవంతంగా ముగిసిందని జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు తెలిపారు. సోమవారం ఖమ్మం జెడ్పి సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ విజయవంతంగా నిర్వహించామని, ఈ సెమినార్ లో నిర్మాణ సంస్థల ప్రతినిధులు, స్థలాల యజమానులు, డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు, రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది, పాత్రికేయులు, వెంచర్ ఓనర్స్, పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన పొందారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పై సభ్యులు అడిగిన వివిధ సందేహాలను పూర్తిస్థాయిలో నివృత్తి చేశామని, ఎల్ఆర్ఎస్ మాడ్యూల్ ను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సూచనలు, మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ టి. సంపత్ కుమార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్. రమా కిషోర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల.అన్నపూర్ణ ను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన బత్తుల.అన్నపూర్ణ ఇటీవల పరాలసిస్ కి గురై,ఖమ్మం లోని ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొంది,వరంగల్ క్రాస్ రోడ్ లోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,శేఖర్,అంబేత్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణిలో

# దరఖాస్తుల స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

**-ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అదే రోజు పరిష్కారం అయ్యేలా చూడాలని అన్న కమిషనర్**

**-ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హెచ్వోడీస్**

**-అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసిన కమిషనర్**





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం ఖమ్మం నగర పరగ సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించడం జరిగినది ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు అదేరోజు పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు ఒకసారి వచ్చిన అర్జీదారుడు మళ్లీ రాకుండా ఇదే రోజు పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. టేకులపల్లి, శ్రీ లక్ష్మీ నగర్ నుంచి ఓ దరఖాస్తుదారుడు తమ ఇంటి పన్ను ఈ సంవత్సరం ఎక్కువగా వచ్చిందని నేను నా ఇంటి నీ అదనంగా ఎటువంటి నిర్మాణం చేపట్టలేదని అయినా కూడా నాకు టాక్స్ ఎక్కువ వచ్చిందని కంప్లైంట్ ఇవ్వగా అది వెరిఫికేషన్ చేసి ఎందుకు వచ్చిందో పరిశీలించాలని ఆర్ ఓ చెప్పారు , శ్రీరామ్నగర్ శ్రీనగర్ కాలనీ నుంచి కూడా అచీదారులు టాక్స్ ఎక్కువగా వస్తుందని అర్జీవుగా ఇవ్వగా పరిశీలించాలని ఆర్ డి ని ఆదేశించారు. జగ్జీవన్ రావు కాలనీ నుంచి ఒక అజీదారుడు తమ ఇంటికి ఇంటి నెంబర్ ఇప్పించాలని అర్జీ ఇవ్వగా. అది వెరిఫై చేయాలనీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. 45వ డివిజన్లో షాప్ యజమానులు సైడ్ కాలువలో చెత్త వేయటం వల్ల నీరు ఆగుతుందని కంప్లైంట్ ఇవ్వగా అది తక్షణమే పరిష్కరించాలని సానిటరీ సూపర్వైజర్ కి ఆదేశించగా అట్టి కంప్లైంట్ ని ఇదే రోజు పరిష్కరించడం జరిగినది. ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించిన దరఖాస్తుదారులు ఎక్కువగా వస్తున్నందున ఎల్ఆర్ఎస్ కోసం ఇంకా రెండు కౌంటర్లు ఎక్కువగా పెట్టి ఎంప్లాయిస్ ని ఎక్కువగా పెట్టి వచ్చినవారికి వారి సమస్యను తెలుసుకొని ఎల్ఆర్ఎస్ ఎలా కట్టాలో వివరించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశించగా తక్షణమే స్పందించిన అధికారులు కౌంటర్లు ఏర్పాటుచేసి సిస్టమ్ ఆపరేటర్లను పెట్టడం జరిగినది. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని డిపార్ట్మెంట్ హెచ్వోడీస్ కచ్చితంగా ప్రజావాణి సమయానికి ప్రజావాణిలో పాల్గొనాలని అన్నారు

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఎన్నికల్లో వాడిన స్టాట్యూటరీ సామాగ్రి కాకుండా ఇతర సామాగ్రిని అవసరం మేరకు వాడుకోవాలని, పనికిరాని వానిని స్క్రాప్ గా తొలగించాలని అన్నారు. భద్రతా సిబ్బందికి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెపన్ బ్యారక్ ఇంకనూ కావాల్సిన సౌకర్యాల కల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిదులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి కె.ఏ. స్వామి కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఎస్. పి. పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ పై అవగాహన





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మ్రిణాల్ శ్రేష్ఠ ఏసీయూటీ, డీసీపీ, ఏసీపీ లతో కలిసి ఎల్ టి పి , రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ కోఆర్డినేషన్తో రియాల్టర్స్ తో ఎల్ఆర్ఎస్ మీద అవగాహన మీటింగ్ ఏర్పాటు ఏర్పాటుచేసి మీటింగ్లో కమిషనర్ రియాల్టర్స్ కి వచ్చినటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగినది. రియాల్టర్స్ 2019-20 మేడ్జ్ విలేజెస్ 10,000 కట్టిన అప్లికేషన్స్ ప్రాసెస్ చేయమని అడిగారు. మార్చి 31 టైం తక్కువగా ఉన్నందున మా దగ్గర చాలా ఫ్లాట్స్ పెండింగ్లో ఉన్నందున కొంచెం టైం ఎక్స్టెన్షన్ ఇవ్వాలని అడిగారు . సర్వర్ ఇష్యూస్ ని త్వరగా పరిష్కరించాలని అడిగారు. 2020 తర్వాత రిజిస్ట్రేషన్ అయిన వాటిని టెక్నికల్గా వాళ్లకు కూడా వెసులుబాటు కల్పించాలని కమిషనర్ నీ అడిగారు వాటి కూడా ఎల్ఆర్ఎస్ కి వెసులుబాటు ఇవ్వాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మీరు చెప్పిన విషయాలన్నీ గవర్నమెంట్ కి రిప్రజెంటేషన్ ఇస్తానని అన్నారు.

# రామాలయం నిర్మాణానికి రూ. 2లక్షల116 విరాళం

**-కమిటీ సభ్యులకు అందజేసిన తేజావత్ శంకర్**

**- గోరీలపాడుతండాలో నిర్మితమవుతున్న ఆలయం**



కూసుమంచి మార్చి 10 ప్రజా జ్యోతి

కూసుమంచిమండలపరిధిలోనిగోరీలపాడుతండాలో నిర్మితమవుతున్న రామాలయ కమిటీకి గ్రామానికి చెందిన తేజావత్ మంజ్యానాయక్ కుమారుడు తేజావత్ శంకర్ (ఓఎన్జీసీ) భారీ విరాళం రూ.200116లు ప్రకటించి సోమవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తానెప్పుడు ముందు ఉండి సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. తమ గ్రామంలో ప్రారంభానికి సిద్ధమవుతున్న ఆలయానికి సాయం చేయడం సంతోషంగా ఉందని ఆయన కుటుంబ సమేతంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఇంత భారీ విరాళం ప్రకటించి అందజేసిన తేజావత్ శంకర్ కుటుంబానికి శ్రీరామ చంద్రమూర్తి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, బాసునాయక్, మాజీ సర్పంచ్ చందానాయక్, జీవన్ లాల్, బానోత్ బాలాజీ, తేజావత్ శ్రీను, బానోత్ చందా (టీచర్), రాజ్ కుమార్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్



**పెనుబల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామ శివారులోని మామిడి తోటలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న వియం బంజర పోలీసులు రైడింగ్ నిర్వహించగా ఐదుగురు వ్యక్తులను పేకాట ఆడుతుండగా గుర్తించిన వియం బంజర యస్ఐ కె. వెంకటేష్ తన సిబ్బందితో వారిని పట్టుకుని వారి వద్ద నుండి 9280/- రూపాయలను, రెండు మోటార్ సైకిల్, 52 పేక ముక్కలను పంచుల సమక్షంలో రికవరీ చేసి, నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే బోర్డు చైర్మన్ తో ఎంపీ వద్దిరాజు భేటీ

**-ఖమ్మం రైల్వే సమస్యలపై వినతి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ నిలయంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ రవిచంద్ర రైల్వే సమస్యలను ప్రస్తావించారు. పలు స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు.. కొత్త ప్లాట్ ఫాం లను విస్తరించడం, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్ల పునరుద్ధరణ, అదనపు హాల్టింగ్ లు, కొత్త రైళ్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలపై బోర్డు చైర్మన్ తో చర్చించారు. ఎంపీ రవిచంద్ర ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయన బోర్డు చైర్మన్ కు విజ్ఞాపన అందజేశారు.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలి

**-మొదటిపేజీ తరువాయి**

మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితిగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్థిత్వం కొల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేశ్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేశకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులకు పరిష్కారం దొరుకుతుందా?




**- బీఎస్పీ, డి.ఎస్.పి పార్టీల ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం.**

**తిరుమలాయపాలెం, మార్చి 10, ప్రజా జ్యోతి :**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో, ప్రజల సమయ భావం, రవాణా సౌకర్యార్థం ను, దృష్టిలో పెట్టుకొని, ఖమ్మం జిల్లా కలెక్టర్ గారు. మండల కేంద్రాల లో ప్రజావాణి (గ్రీవెన్స్ లు )లు ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే అయితే ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారాల పై వివరణ కోరుతూ బిఎస్పీ, డిఎస్పీ నాయకులు సోమవారం ఎమ్మార్వో కి వినతి అందజేశారు. అనంతరం, బిఎస్పి నాయకులు మట్టే నాగేశ్వరావు, కొమ్ము పూలే మాట్లాడుతూ మొదటి ప్రజావాణి నుండి, ఈరోజు వరకు ఏ ఏ శాఖల ద్వారా ఎన్ని ఫిర్యాదులు అందినాయి. వాటిని ఆయా శాఖ అధికారులు వీటి లో ఎన్ని పరిష్కరించారు. పరిష్కారం కాని సమస్యలు మండల అధికారులపరిధిలో కాకుండా, పై అధికారుల స్థాయి లో ఏమైనా ఉన్నాయా, వాటి వివరాలను, ప్రజలకు జవాబుదారుతనంతో పత్రిక ప్రకటన ద్వారా అధికారులు బహిర్గతం చేయాలనీ, బీఎస్పీ, డిఎస్పి పార్టీలు డిమాండు చేస్తున్నాయి. అలాగే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే పరిష్కారం దొరుకుతుందనే నమ్మకం ప్రజలకు ఈ ప్రభుత్వం , అధికారులు, కలిగించాలని, సమస్యలతో ఉన్న ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా, పరిష్కారం చూపాలని, ప్రజావాణిలో ఫిర్యాదు చేసే వాటికి, ప్రజావాణి పేరుతో ఆక్నాలజీమెంటు రిసిప్ట్ ఇవ్వాలని, తెలియజేయజేశారు. ఈ కార్యక్రమం లో పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరావు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, డి.ఎస్.పి మండల నాయకులు నేలమర్రి సురేష్, పోలేపొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహిత షేక్.చోటే బాబాను ఘనంగా సత్కరించిన బంధువులు, స్నేహితులు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 10

డాక్టరేట్ గ్రహిత కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ సేవాదళ్ షేక్ చోటే బాబాకు డాక్టరేట్ రావడాన్ని రబ్బనా రేడియం,కార్ యాక్సిరిస్ వ్యవస్థాపకులు యం.డి. అఫ్జల్, ఎఐటియుసి నాయకులు మంద వెంకటేశ్వర్లు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఈరోజు సోమవారం స్థానిక బైపాస్ రోడ్డు నందు గల సిపిఐ పార్టీ కార్యాలయం షాపింగ్ కాంప్లెక్స్ నందు లబ్బనా రేడియం మరియు కార్ యాక్సిరిస్ షాపులో డాక్టరేట్ గ్రహిత షేక్ చోటే బాబాను పూలమాలలు, శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ డాక్టరేట్ సెమినార్లో 2025. యూరోపియన్ యూనివర్సిటీ వారు మరియు అమెరికన్ యూనివర్సిటీ వారు కలిసి ప్రపంచంలో ఒక 20 దేశాలలో పలు రంగాలలో సేవలు గుర్తించి ఢిల్లీలో ఫైవ్ స్టార్ హోటల్లో సెమినార్ జరిగిందని తెలియజేశారు. ఈ సెమినార్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ సేవాదళ్ షేక్ చోటేబాబాకు యూరోపియన్ యూనివర్సిటీ వారు గౌరవడాక్టరేట్ డిగ్రీని సోషల్ సర్వీస్ మరియు పబ్లిక్ రిలేషన్షిప్ పైన ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సెమినార్ లో 2025 సంవత్సరానికి 20 దేశాల్లో వారి వారి సేవలను గుర్తించి వందమందికి డాక్టరేట్ ఇవ్వటం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్య అతిథులుగా పలు దేశాల నుండి ఎంబసీ కౌన్సిలర్. గణ హై కమిషన్. శ్రీలంక గ్లోబల్ టూరిజం కౌన్సిల్ మెంబర్. పలస్తీన్ ఎంబసీ కౌన్సిలర్. ఐలాండ్ ఇటలీ అమెరికా యూరప్ ఫ్రాన్స్ ఇంటర్నేషనల్ డెలిగేట్స్ సెంట్రల్ యూనివర్సిటీ.వారణాసి యూనివర్సిటీ. వెంకటేశ్వర ఓపెన్ యూనివర్సిటీ.మోనాడ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు మరియు ప్రొఫెసర్లు. సెంట్రల్ మినిస్టర్ ఫర్ సోషల్ జస్టిస్ భారత పద్మశ్రీ అవార్డు గ్రహీత జితేందర్ సింగ్ షుంటే, అధికారులు మేధావులు పాల్గొన్నారని తెలిపారు. ఇంత పెద్ద సెమినార్లో ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి షేక్ చోటే బాబాకు ఈ డాక్టరేట్ డిగ్రీ రావడం అందరూ సంతోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యం.డి. నవాజ్, ఖాజా, మల్సూర్, అర్షద్, చాంద్ పాషా, రాధాకృష్ణ, కర్నాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఖాదర్ బాబా,శఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

**-రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు**
**-ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి**
**-చుక్కనీరు వృధా కాకుండా సమర్థవంతంగా నీటి నిర్వహణ జరగాలి**
**-రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్.**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు.ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం ఆందోళనలు చేయడం, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ లు వాసంతి, వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.